
జాతీయ గీతంలో జెండా ప్రదర్శిస్తున్న విద్యార్థులు


ఏకేయూలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్


సంతనూతలపాడులో విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న, ఎంపీపీ, జెడ్పీటీసీ


రెడ్డి హాస్టల్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, నాయకులు

మదినిండా మువ్వన్నెల జెండా..

- ఘనంగా 79వ స్వాతంత్య్ర దిన వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జెండా ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు



ఒంగోలు సబర్బన్: ఊరువాడా తివర్ణమైంది.. దేశభక్తితో ప్రతి హృదయం ఉప్పొంగింది. ఆగస్టు 15 స్వాతంత్య్ర దినోత్సవం రాగానే మనలో తెలియని భావోద్వేగం. స్వాతంత్య్రం కోసం ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనందరం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం. శుక్రవారం 79 స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాలపై మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

■ కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో బీసీ హెచ్.ఓబులేసు, జిల్లా పౌర సరఫరా అధికారి పద్మశ్రీ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

■ ఏపీఎన్‌జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘ భవనంలో ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, షేక్ మగ్దుం షరీఫ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు

■ ఒంగోలులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్-1 వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర చిన్నారి, తాతా ప్రసాద్‌తో పాటు ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

■ కర్నూలు రోడ్డులో స్టేట్ బ్యాంకు వద్ద మిలిటరీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాగేశ్వరావు, సిద్దార్థ ప్రసాద్, వెంకట రెడి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

■ నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో మేయర్ సుజాత జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు విధుల్లో ప్రతిభ కనబరిచినందుకుగాను ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కమిషనర్ వెంకటేశ్వర రావు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

■ ఒంగోలు ఎలక్ట్రికల్-ఎలక్ట్రానిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్‌లో సంస్థ జిల్లా అధ్యక్షుడు బొడ్డు నరసింహారావు ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

■ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి యోగయ్యయాదవ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఆంధ్ర హైస్కూల్ స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి.

ఒంగోలు మెట్రో: ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో క్లబ్ అధ్యక్షుడు ఈదుపల్లి గురునాథరావు జెండా వందనం చేశారు.

ఒంగోలు సిటీ: ఆంధ్ర కేసరి యూనివర్సిటీ స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. వీసీ డీవీఆర్ మూర్తి జాతీయజెండా ఎగురవేసి ప్రసంగించారు. రిజిస్ట్రార్ బి.హరిబాబు, ప్రిన్సిపాల్ నిర్మలామణి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

■ ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిడమనూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెంచు ప్రసాద్ కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి ఉపాధ్యాయులకి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.


పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఒంగోలు వన్‌టౌన్: నగరంలోని మామిడిపాలెంలో ఉన్న రెడ్డి హాస్టల్‌లో స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి దేశ ఔన్నత్యాన్ని వివరించారు. కార్యక్రమంలో వార్డెన్ రమణా రెడ్డి, కార్యదర్శి దేసీ ఆదిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ మాల కొండారెడ్డి, నరసారెడ్డి, సుబ్బారెడ్డి, వినయ్‌కుమార్ రెడ్డి, సాంబి రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామలింగా రెడ్డి పాల్గొన్నారు.

సందడి చేసిన చిన్నారులు, యువత

సంతనూతలపాడు(చీమకుర్తి రూరల్)/చీమకుర్తి రూరల్: చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జాతీయ జండా ఆవిష్కరించారు. కార్యాక్రయంలో ఎంపీడీవో రాఘవేంద్ర, వైస్ ఎంపీపీ జేష్ఠ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, పరిపాలన అధికారి వి శ్రీనివాసరావు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. మంచికలపాడులో సర్పంచ్ పెరికల నాగేశ్వరరావు, పడమటి నాయుడుపాలెంలో సర్పంచ్ బొంతా కరుణప్రియ సంతోష్ జాతీయ జెండా ఎగురవేసారు. ఈ కార్యాక్రయంలో ఎంపీటీసీ కూడలి అంజలి, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

■ సంతనూతలపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బుడంగుంట విజయ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో సురేష్‌బాబు, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, సర్పంచ్ దర్శి నాగమణి, మండల నాయకులు నాగేశ్వరరావు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

■ కొనగానివారిపాలెంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాలినేని కళ్యాణ్‌రెడ్డి జాతీయ జండాలతో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ ఎస్ మల్లయ్య, పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

■ సంతనూతలపాడు హైస్కూల్‌లో హెచ్‌ఎం ప్రమోద్ అధ్యక్షతన, ఈ ఏడాది 10వ తరగతి మెరిట్ విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సుబ్బారావు రామకృష్ణ పోత్సాహకాలు అందించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ అంకమ్మరావు, తన్నీరు శ్రీను, ఎం శ్రీనువాసరావు పాల్గొన్నారు.

■ మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీవో వీ జ్యోతి, వాకా కోటిరెడ్డి, పైడిపాటి వెంకట్రావు, గుడ్డపాతల రవి, పైనం ప్రభాకర్, బొమ్మల రామాంజనేయులు, పైనం శ్రీనివాసరావు, కాకర్లపూడి రజిని, రాయపాటి విల్సన్, జాలయ్య, శ్రీకాంత్, జయమ్మ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం: మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 79వ స్వాతంత్య్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శాంతి, ఎంపీడీవో శ్రీకృష్ణ, ఎస్సై సుధాకర్ బాబు, కొత్తపట్నం, ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డాక్టర్లు శ్రావ్య, నవ్వరెడ్డి జాతీయ పతాన్ని ఆవిష్కరించారు. వెలుగు, ఎన్ఆర్‌జీఎస్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: దేశ స్వాతంత్య్రం కోసం ఎంతో మంది త్యాగధనుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్ర ఫలాలు అని నాగులుప్పలపాడు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాతీయ జెండా ఎగురవేశారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు పార్కులో క్లబ్ ఉపాధ్యక్షుడు కొంజేటి సురేష్ జెండా ఎగురవేశారు, వినోదరాయునిపాలెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఘట్టమనేని అశోక్, ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లచ్చంశెట్టి రామయ్య, మాణిక్యమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రూ.30 వేల నగదు బహుమతి అందజేశారు. వాసవీ జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో అమరా సుబ్బారావు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో తేళ్ల రవి కుమార్, ఏవో దక్షిణామూర్తి, టీ శ్యామ్యూల్ ఉన్నారు.

చీమకుర్తి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, హెచ్‌ఎం జీ.వీరాస్వామి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జెడ్పీ బాలికల హైస్కూలులో గత సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థినిలకు సీహెచ్ జయప్రద, స్వరూపారాణి ఆర్థిక సహకారంతో అందించిన నగదు బహుమతిని జెడ్పీటీసీ సభ్యుడు, స్థానిక కౌన్సిలర్ గోరంట్ల అంజలి చేతుల మీదుగా అందించారు. చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలులో లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ బీ.జవహర్, చలువాది బదరీనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందించారు.

ఒంగోలు టౌన్: నగరంలోని భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నాయకులు స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. గ్రామీణ వైద్యులు శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగరేశారు. కిమ్స్ ఆసుపత్రి, కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ హరిష్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ టి.గిరి నాయుడు, సీఈవో అంకిరెడ్డి, మెడికల్ డైరక్టర్ డా.టి. శ్రీహరిరెడ్డి వైద్య రంగం పాత్ర వివరించారు.


జాతీయ జెండాలను చేతబూని మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న విద్యార్థినులు


కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న జేసీ గోపాలకృష్ణ, డీఆర్‌ఓ


నాగులుప్పలపాడులో ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ అశోక్


కొనగానివారిపాలెం గ్రామంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ర్యాలీ..


మామిడిపాలెంలోని ఎస్ఎస్ ట్యాంకు వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


చీమకుర్తిలో స్వాతంత్య్ర దిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ శ్రీనివాసరావు


చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి


మంచికలపాడులో జెండా ఎగురవేస్తున్న నాయకులు, సచివాలయ సిబ్బంది


ప్రకాశం పంతులు మునిమనుమడు, స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న మంత్రి, ఎంపీ, ఎస్పీ, జేసీ


ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ


ఒంగోలులో జాతీయ జెండా ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు


కొత్తపట్నం పీహెచ్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ శ్రావ్య


మద్దిపాడులో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఎంపీడీవో


నాగులుప్పలపాడులో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి


ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూమ్‌లో జెండావందనం చేస్తున్న కవులు, కళాకారులు


ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో జెండావందనం చేస్తున్న యాజమాన్యం


చీమకుర్తిలో విద్యార్థులకు బహుమతులను ఇస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు

క్లుప్తంగా

బూచేపల్లిని కలిసిన బొట్ల రామారావు



ఒంగోలు సిటీ: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన బొట్ల రామారావు ఒంగోలు పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబులను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ, చుండూరి రవిబాబులను బొట్ల రామారావు శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొగ్గుల శ్రీనివాసరెడ్డి, నాయకులు ఈదా వెంకటరెడ్డి, ఫణిదపు సుధాకర్, తొట్టెంపూడి సురేష్, తదితరులు ఉన్నారు.

దళితులకు లేని శ్మశాన భూములు

ఒంగోలువన్‌టౌన్: స్వాతంత్య్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా దళితులకు కనీసం శ్మశాన భూములు కుడా ప్రభుత్వాలు కేటాయించలేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు విమర్శించారు. ఒంగోలులోని సమితి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ చట్టం అమలు చేయకుండా తూట్లు పొడుస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కార్పొరేషన్‌ల ద్వారా నిధులు కేటాయించకుండా ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు పబ్లిసిటి స్టంట్‌లు చేస్తున్నారన్నారు.

ఉత్తమ సేవకులకు పురస్కారాలు


మంత్రి నుంచి ప్రశంస పత్రం అందుకుంటున్న ఏపీఎం నరేంద్ర


ప్రశంస పత్రాన్ని తీసుకుంటున్న చీమకుర్తి సబ్‌రిజిస్ట్రార్ మురళి


అవార్డు తీసుకుంటున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

చీమకుర్తి: కార్యాలయాలలో అధికారులు అందించిన విశేష సేవలకు ప్రభుత్వం గుర్తించి విశిష్ట పురస్కారాలను అందించింది. చీమకుర్తిలోని సబ్‌రిజిస్ట్రార్ ఎం.మురళి, తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య అవార్డుల కోసం ఎంపికకాగా వారికి మెడెల్‌తో పాటు ప్రశంస పత్రాలను శుక్రవారం ఒంగోలు పోలీస్ పరేడ్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డులను అందుకున్న అధికారులను వారి సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించారు.

నాగులుప్పలపాడు: డీఆర్‌డీఏ వెలుగు ప్రాజెక్టు తరుపున మండల ఏపీఎం బత్తుల నరేంద్ర కుమార్‌కు ఉత్తమసేవా పత్రం అందుకున్నారు. ఒంగోలు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.


అవార్డు అందుకుంటున్న కమిషనర్ రామకృష్ణయ్య

గురుకుల పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు


అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్

నాగులుప్పలపాడు: అమ్మనబ్రోలు బాలికల గురుకుల పాఠశాలకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు లభించింది. శుక్రవారం విజయవాడలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రిన్సిపాల్ కే మాధవి అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024–25కు పదిలో వందశాతం ఉత్తీర్ణత, సగటు ఉత్తీర్ణత సాధించినందుకు ఈ అవార్డు లభించిందని ఆమె తెలిపారు.

పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠలో బూచేపల్లి

చీమకుర్తి రూరల్: మండలంలోని పడమటి నాయుడుపాలెం గ్రామంలో పోలేరమ్మ పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రంలో జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీర్వాచనాలు తీసుకున్నారు . కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నం శ్రీధర్‌బాబు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ జేష్ఠ శ్రీను, మాజీ సర్పంచ్ కూరాకుల రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు చీదర్ల శేషు, ఆర్‌టిఐ వింగ్ అధ్యక్షుడు సంతోష్, కూరాకుల శ్రీను, సుబ్బారెడ్డి, మాలకోటయ్య, బి, శ్రీను, పాముల సుబ్బయ్య, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

సందడిగా కలెక్టరేట్‌లో ఎట్ హోం


న్యాయమూర్తులతో జిల్లా కలెక్టర్ అన్సారియా


కుటుంబ సభ్యులతో జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు సబర్బన్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన 'ఎట్ హోం ' కార్యక్రమం సందడిగా జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులను, అధికారులను జిల్లా కలెక్టర్ స్వయంగా పలకరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

గణతంత్రం, స్వాతంత్ర్యానికి తేడా తెలియని వారున్నారు

ఒంగోలు టౌన్: దేశంలో నేటికి చాలా మందికి రాజ్యాంగంపై అవగాహన లేదని, గణతంత్రానికి, స్వాతంత్రానికి తేడా తెలియనివారు చాలా మంది ఉన్నారని.. జాతీయ సమాచార హక్కుల కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు అన్నారు. ఓపిడిఆర్, ప్రజాస్వామ్య హక్కుల వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆచార్య రంగ భవన్లో భారత రాజ్యాంగం కనీస అవగాహన అంశం మీద సదసు నిర్వహించారు. ఈ సదసుకు ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీధరాచార్యులు మాట్లాడుతూ.. దేశంలో 65 లక్షల ఓట్లను తొలగిస్తుంటే సాక్షాత్తు సుప్రీం కోర్టు కలగజేసుకోవాల్సి వచ్చిందంటే దేశంలో ప్రజా స్వామ్యం ఏ స్థాయిలో వర్ధిల్లుతుందో అర్ధమవుతుందన్నారు. రాజ్యాంగంలో ఫిరాయింపుల చట్టాన్ని అంబేడ్కర్ రాయలేదని, పాలకులే తమ ఇష్టం వచ్చినట్లు రాసుకున్నారని చెప్పారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. దేశంలోని 21 మంది కార్పోరేట్ శక్తుల చేతుల్లో 48 శాతం ప్రజల సంపద కుప్పపడివుందన్నారు. రైతులలో నాలుగు శాతం మందికి కూడా కనీస మద్దతు ధర్పై అవగాహన లేదన్నారు. సదసుకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించగా డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, రైతు సంఘం నాయకులు వీరారెడ్డి, జంగాల కోటి, భీమవరపు సుబ్బారావు, ప్రొ.సుధాకర్, సూర్య కుమారి, మాధవి, రాజశేఖర్ , సంకు మనోరమ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగంపై నిర్వహించిన వ్యక్తత్వ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.



సదసులో మాట్లాడుతున్న శోభనాద్రిశ్వరరావు, పక్కన చుండూరి, శ్రీధర్

పుస్తకం మంచి స్నేహితుడు


పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి, ఎంపీ, రామకృష్ణ

ఒంగోలు టౌన్: జీవితంలో విజయం సాధించాలంటే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి తలిదండ్రులు తమ చిన్నారులకు పుస్తకాలను చదవడం అలవాటు చేయాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సూచించారు. శుక్రవారం నగరంలోని పీవీఆర్ బాలుర పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన పుస్తక మహోత్సవాన్ని ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జనార్దన్ , గ్రంథాలయాల సంస్థ డైరక్టర్ కృష్ణమోహన్, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి అధ్యక్షులు లక్ష్మయ్య, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పుస్తక మహోత్సవంలో 34 స్టాల్స్ ఉన్నాయని, 550కి పైగా ప్రచురణకర్తల నుంచి సేకరించిన 50 వేలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.

ఎస్సై సుధాకర్‌బాబుకు అవార్డు


అవార్డు అందుకుంటున్న ఎస్సై

కొత్తపట్నం: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించినందుకుగాను స్థానిక ఎస్సై వీ సుధాకర్ బాబుకు అవార్డు లభించింది. ఒంగోలులో శుక్రవారం పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఎస్సైకు సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.